TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 77 ISSUE NO : 77 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | బుధవారం, ఆగష్టు 20 2025 Wednesday,August,20,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు...

## ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!


- భారత వాయుసేనలో ఒక శకం ముగింపు..
- చివరిసారిగా గాల్లోకి మిగ్-21
- సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్
- 1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం
- ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు
- తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు



2లో.

## ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

- ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం
- సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు
- భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ



2లో.

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- వికారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**వికారాబాద్,ఆగస్టు19:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. మిగతా2లో...

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



2లో

- విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి
- ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా
- ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి



## కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

2లో.

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

### యూరియా కోటా విడుదల చేయండి

### కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వినతి



**హైదరాబాద్,ఆగస్టు 19:** తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. మిగతాది 2లో...

## వాటి ధరలు తగ్గించండి.. అప్పుడు అన్ని ధరలు తగ్గుతాయి: కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 19:**గత పుష్కరకాలంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను పెంచి లక్షల కోట్ల రూపాయలను కేంద్రం ప్రజల నుంచి దోచుకుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జిఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అని.. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుందంటూ కేంద్ర సర్కార్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. బుధవారం జిఎస్టీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి కెటిఆర్ బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు ప్రతినెల వేలాది రూపాయలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జీఎస్టీ స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రోల్ ధరలను తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను మిగతా2లో...

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు




2లో.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది.జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రము ఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

**హైదరాబాద్, ఆగస్టు 19:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించరు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్‌లో చివరి ల్యాండింగ్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్–21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది.యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు1971 భారత్–పాక్ యుద్ధంలో మిగ్–21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్–86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు. "మృత్యువుకు క్షణాల దూరంలో ఉన్నాననిపించింది. కానీ మిగ్–21 వేగం, నా శిక్షణ నన్ను కాపాడాయి" అని బ్రార్ వివరించారు.

## వాటి ధరలు తగ్గించండి.. అప్పుడు అన్ని ధరలు తగ్గుతాయి: కెటిఆర్

(మొదటి పేజి తరువాయి)

పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి. అన్ని జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి. విద్యకు సంబంధిత ఫీజు లపై విధించే జీఎస్టీని పూర్తిగా తొలగించాలి. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు, ప్రాణాలు కాపాడే జీవనావశ్యక ఔషధాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి" అని కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

● జలదిగ్బంధంలోనే ఏడుపాయల

**మెదక్,ఆగస్టు19:** సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు– చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది.

# ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

### ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:**

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్–చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్–బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం.

జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు– సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ– అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ– అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయి ంచింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్ప డితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు– కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర మే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు– కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమిత మవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతు న్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుం డగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు– లైట్ తీసుకుంటు–న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు– తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా– బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ– మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా–బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్–భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట–బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ– ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిం దని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

(మొదటి పేజి తరువాయి)

ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ– ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

### శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు

### వ్యవసాయశాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్టు 19:** కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు– చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించా లంటే, ఇప్పు డు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు–ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరా లలో ఆయిల్ పామ్ సాగు చేయ డం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొద టి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు–గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 77

Wednesday,august,20,2025

బుధవారం,
ఆగష్టు 20, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## నేడు స్టేడియంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### షాదనగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఇండోర్ స్టేడియంలో రెండు కోట్ల 75 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన కార్యక్రమం గౌరవ శాసనసభ్యులు వీర్ల పల్లి శంకర్ హాజరు కానున్నట్లు షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ క్లబ్ అధ్యక్షుడు రవితేజ తెలిపారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎస్ఎస్ యుఐ నాయకులు,క్రీడాకారులు పెద్దఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య



**నమస్తే భారత్ / కొడంగల్ :** కొత్తపల్లి మండలంలోని నిడ్జింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను మంగళవారం డిఎస్పి నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, కుంటలు నిండి పొంగి పొర్లుతున్న ందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండ చూడాలని అలాగే, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని సూచించారు. పాత ఇండ్లలో ఉండరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీపీస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1 న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

### పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి




**నమస్తే భారత్ :-మరిపెడ :** సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యములో సెప్టెంబర్ 01 వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,మరిపెడ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఈ.అనంతరావు మరిపెడ పిఆర్టీయూ శ్రేణులతో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది అన్నారు. సీపీస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, సీపీస్ రద్దు అయ్యేంత వరకు పి ఆర్టీయూ పోరాటం సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తున్నందున మండలం లోని పిఆర్టీయూ ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ధర్నాని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,జిల్లా బాధ్యులు గండి.కరుణాకర్,సరోజ,గుర్రం వెంకన్న,మండల బాధ్యులు లెనిన్,రవి,జహేదా బేగం,శ్రీను,మంగిలాల్,వెంకటేశ్వరావు, రాజకుమారి,స్వప్న,శౌరి నివేదిత,ప్రకాష్,శ్రీశైలం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఫోటోగ్రఫీ డే



**నమస్తే భారత్ :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వరల్డ్ ఫోటోగ్రఫీ డే కార్యక్రమానికి డాగురే కి పూల మాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి విజయవంతం చేసిన మరిపెడ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసి యేషన్ సభ్యులకు అందరికి కృత జ్ఞతలు తెలియ జేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు. జిల్లా గౌరవ కార్యనిర్వాహ అధ్యక్షు లు. ఫకృద్దీన్ మరిపెడ అధ్యక్షులు నరేష్ కార్యదర్శి లింగన్న.ఉప అధ్యక్షులు రవి సహాయ కోశాధికారి మధు రాజు సునీల్ బ్రమ్మం హన్మంత్ వీరు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలిసిన నాయకులు



**నమస్తే భారత్ / కొడంగల్ :** మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును మంగళవారం హైదరాబాద్లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నారాయణపేట ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, తాలూకా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది నర్సిములు ముదిరాజ్, తాలూకా కార్యదర్శి నెల్లి రాములు ముదిరాజ్, దుద్యాల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లగచర్ల అంజయ్య, మద్దూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వంచర్ల గోపాల్, కొడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, కొత్తపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావాలి సాయిలు ముదిరాజ్ బుడ్డోళ్ల రవి ముదిరాజ్, రాజు తదితరులు ఉన్నారు.

## సినీ పరిశ్రమ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరైంది కాదు

### తమ్మారెడ్డి భరద్వాజ లాగా సినీ పరిశ్రమ పెద్దలందరూ కార్మికులకు అండగా నిలవాలి పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్19:**గత పదహారు రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు సుమారు 15000 మంది కార్మికులు తమ వేతనాల పెంచాలని, పెంచిన వేతనాలను సకాలంలో చెల్లించాలని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నా నిర్మాతల మండలి, అటు ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని, వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సినిమా షూటింగ్లు, పోస్ట్-ప్రొడక్షన్ పనులన్నీ నిలిచిపోయాయి అని, దీనివల్ల కార్మికులు ఇబ్బంగులు ఎదుర్కొంటున్నారని, ఈ సమ్మె కేవలం ఒక తాత్కాలిక వివాదం మాత్రమే కాదనీ , తెలుగు చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసమానతలకు, కార్మికుల పట్ల ఉన్న నిర్లక్ష్యామే అన్నారు.తెలుగు సినీ పరిశ్రమలో సుమారు 24 క్రాఫ్టలలో 15,000 మందికి పైగా రిజిస్టరైన కార్మికులు పనిచేస్తున్నట్లు, వీరిలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు అనేక మంది ఉన్నారని,ఈ కార్మికులందరూ సినీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ, అనేక కష్ట నష్టాలు పడుతుంటే, స్టార్ హీరోల రెమ్యునరేషన్లు ఆకాశాన్ని అంటుతున్నాయి, అగ్ర హీరోలు సినిమాకు రూ 80 కోట్ల నుంచి రూ 150 కోట్లు తీసుకుంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. హీరోయిన్లు కూడా ఒక్కో సినిమాకు రూ 5 కోట్ల నుంచి రూ 10 కోట్ల వరకు పారితోషికాలు అందుకుంటున్నారు. కానీ కాయా కష్టం చేసే కార్మికులకు మాత్రం వేతనాలు పెంచకపోవడం దారుణం అన్నారు. ఒక సినిమా బడ్జెట్లో ఎక్కువ భాగం హీరో, హీరోయిన్ల, దర్శకుల రెమ్యునరేషన్లకే కేటాయిస్తున్నప్పుడు, కార్మికుల వేతనాలను పెంచడానికి నిరాకరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కార్మికులకు పని ప్రదేశంలో భద్రత. ప్రమాదాలు జరిగినప్పుడు సరైన పరిహారం, వైద్య సదుపాయాలు అందడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం బీమా, ఆరోగ్య భద్రత వంటి కనీస సౌకర్యాలు కూడా లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. సినీ పరిశ్రమలో పెద్దలు అందరూ తమ్మారెడ్డి భరద్వాజ లాగా కార్మికులకు అండగా ఉండాలి. కార్మికులు పదహారు రోజులుగా సమ్మె చేస్తున్నా ఇంకా నిర్మాతల మండలి సమస్య పరిష్కరించకుండా జటిలం చేయటం సరైంది కాదు. వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కోరారు.



## భారీ వర్షాలపై అప్రమత్తం - కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు







**తేదీ, ఆగస్టు, 19, 2025 - (నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫో, అవుట్ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని,ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ దాడులు

### తన అమ్మమ్మ పేరు మీద ఉన్న పొలాన్ని తన పేరు మీదకు మార్చుకోవడానికి బాధితుడు వెళ్తే. తాసీల్దర్. లల్లిత. సర్వేయర్ రవి. బాధితుడి నుంచి 150000 ఒక లక్ష యాభై వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేశారని. తెలియజేసిన హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ తెలిపారు.



**నమస్తే భారత్ ఆగస్టు 19 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు తన అమ్మమ్మ పేరు మీద ఉన్న పొలాన్ని తన పేరు మీదకు మార్చుకోవడానికి తాసిల్దార్ కార్యాలయానికి బాధితుడు వెళ్ళినప్పుడు తాసిల్దార్.లల్లిత 50 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో దిక్కుతోచని స్థితిలో బాధితుడు 50 వేల రూపాయలు లంచంగా ఇచ్చాడు. లంచం తీసుకున్న తాసిల్దార్ కరప్షన్ చేసే మీసేవ ద్వారా చెయ్యాలని చెప్పారు. మీ సేవ ద్వారా కరప్షన్ చేసే టైంలో సర్వర్ రాకపోవడంతో ఆరోజు పనిని పెండింగ్లో పెట్టారు.తర్వాత చేస్తాం అని బాధితులకు చెప్పిన తహసిల్దార్ మీ సేవలో మేము కరప్షన్ చేస్తాము మరో లక్ష రూపాయలు ఇవ్వాలని బాధితుడుని తాసిల్దార్ లల్లిత. డిమాండ్ చేశారు. మొదటి తీసుకున్న 50 వేల రూపాయలు తాసిల్దార్ తీసుకోవడంతో రెండోసారి డిమాండ్ చేసిన లక్ష రూపాయలలో 50000 తాసిల్దార్ లల్లిత కు. 50,000 సర్వేయర్ కోట రవి కి ఇవ్వాలని బాధితుడికి తెలియజేశారు. అంత డబ్బు ఇచ్చుకోవాలని బాధితుడు ఈ విషయాన్ని ఎసిబి అధికారులకు తెలియజేశాడు. ఎసిబి అధికారులు ఆమనగల్ తాసిల్దార్ కార్యాలయం పై దాడులు నిర్వహించి పకడ్బందీ ప్లాన్ తో తాసిల్దారుని సర్వేర్ ని హెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిద్దరిపై కేసు రిజిస్టర్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని మీడియా ముఖంగా తెలియజేసిన ఏసీబీ అధికారులు. ఏ అధికారైన లంచం డిమాండ్ చేస్తే ధైర్యంగా ఏసీబీ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి- తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి ఆదేశాలు




**తేదీ, ఆగస్టు, 19, 2025- ( నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్:- జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని,పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహ దారులు,వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహ దారులు,వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించే లా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరా యం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణి

**పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:**అందరూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ నందిగామ మండలం గుడి మామిడిపల్లి గ్రామపంచాయతీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు మరియు వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి రమేష్ ఆనంద్ మరియు వైస్ ప్రెసిడెంట్ అదెట్ల శివ సాయి తరుణ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ కుమార్ మరియు చిర్ర రామచందర్ చిర్ర శ్రావణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ విచార్ మంచ్ జిల్లా అధ్యక్షునిగా గడ్డల మల్లేష్ ఎన్నిక

**మల్లేష్ యొక్క సేవా కార్యక్రమాలను గుర్తించి నరేంద్ర మోడీ విచార్ మంచ్ మహబూబ్ నగర్ అధ్యక్షునిగా ఎన్నికైన**
**గంగాధర్ పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం**




Narendra Modi Vichar Manch & Mission New India
నరేంద్ర మోడీ విచార్ మంచ్ & మిషన్ న్యూ ఇండియా
Regd No 0171/2004
T.Madhusudhan Goud, President, Telangana State. Ph: +91 81258 65999

Letter No. 92/25 Date: 08-08-2025

To
Gaddala Mallesh,
Mahabubnagar Distrtict
Telangana

APPOINTMENT LETTER

Dear Sir,

You are appointed as the Mahabubnagar District President of Telangana Narendra Modi Vichar Manch. This appointment will be effective from today, 08-08-2025, till further orders. While entrusting you with an important responsibility, it is expected from you that you will play an important role in the extensive expansion of the Manch in the state and district. You will convey the objectives of the Manch to the general public, and will constantly strive for the security, self-respect, social culture and economic upliftment of social and their dependents.
You will keep the senior officials of the forum informed from time to time about the work done by you. This appointment letter will be effective from today till further orders. Narendera Modi Vichar Manch family welcomes and salutes you. Wishes you a bright future. May you achieve state wide pride through the work done by you.

T.Madhusudhan Goud,
Telangana State President & South India Incharge
Narendra Modi Vicahr Manch & Mission New India

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:** సమాజానికి ఎన్నో సామాజిక సేవలను పరిచయం చేసిన మల్లేష్ ఇలాంటి ఆర్గనైజేషన్ లో జిల్లా స్థాయిలో గుర్తింపు దక్కడం గొప్ప విషయమని గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ సామాజిక మరియు దేశ అభివృద్ధి కార్యక్రమాలలో నరేంద్ర మోడీ విచారి మంచ్ ఎప్పుడూ ముందుంటుందని నరేంద్ర మోడీ విచార మంచ్ మిషన్ న్యూ ఇండియా ఆలయాల రక్ష మరియు గో రక్ష తోపాటు దేశ అభివృద్ధి మరియు సామాజిక అభివృద్ధి తోపాటుగా సమాజ సేవా దృక్పథం దృక్పథంతో ఎప్పుడు ప్రజల్లో మమేకమై ముందుకు వెళుతుందని నషా ముక్తి భారత్ కోసం కూడా పోరాటం చేస్తాం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం కూడా పోరాటం చేస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ విచార్ మంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ గౌడ్, మరియు నేషనల్ అడ్వైజర్ నటేష్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




**తేదీ, ఆగస్టు, 19, 2025 - (నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్:–జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (బుధవారం) నిర్మల్ జిల్లాలోనివిద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు.రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఆకట్టుకున్న బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన



**నమస్తే భారత్ / కొడంగల్ :** మద్దూరు మండల కేంద్రంలోని షా గార్డెన్ లో మంగళవారం మండల విద్యాధికారి బాలకిష్టప్ప అధ్యక్షతన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో బోధించే బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ పద్ధతి వల్ల విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ పద్ధతి తమను ఎంతో ఆకట్టుకుందని ఆహ్వానితులు అన్నారు. ప్రతి సబ్జెక్టు నుండి 15 అంశాలను ప్రదర్శించారు. వీటిలో ఉత్తమమైన మొదటి రెండు ప్రదర్శనలు జిల్లాస్థాయి మేళా కు ఎంపిక చేయబడ్డాయి. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, మాజీ ఎంపిటిసి వెంకటయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, ఏ ఎం ఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, నాగార్జున రెడ్డి వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ వారి సేవలు అమోఘం.

**పేద విద్యార్థిని జాహ్నవి కి సైకిల్ పంపిణీ.**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:**రోజురోజుకు లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప వారి సేవలు అద్భుతం గా జరుగుతున్నాయి. వారి సేవలో భాగంగా మంగళవారం రోజున లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ అధ్యక్షులు లయన్ రవి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బుగ్గరెడ్డి ఫంక్షన్ హాల్ నందు రిజియన్ చేర్మెన్ ఏ. మనోహర్ రెడ్డి సహకారం తో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ %డ% షాద్ నగర్ గ్రంథాలయం చైర్మన్ లయన్ మదన్ మోహన్ రెడ్డి సమక్షంలో పేద విద్యార్థిని జాహ్నవి కి సైకిల్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా బాలరాజ్ లయన్ మనోహర్ రెడ్డి(రిజియన్ చైర్మన్ )ని సన్మానం చేశారు, లయన్ అశోక్, లయన్ సతీష్, లయన్ వెంకట్ పాల్గొన్నారని తెలిపిన లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవ సంకల్ప్ సెక్రటరీ లయన్ విజేందర్ రెడ్డి.

# మహాదేవ్ పూర్ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయించండి

**యువ నాయకుడు భాగాళ్ల నరసింహా ఎమ్మెల్యేను కలిసి వివరించిన బాగాళ్ల నర్సింహా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:** విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని గ్రామ యువ నాయకుడు బాగళ్ల నరసింహ్మ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బాగళ్ల నరసింహ కలుసుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడిలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడను నిర్మించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విడతలో ప్రహరీ గోడల నిర్మాణాలను కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం యువ నాయకుడు నరసింహ మాట్లాడుతూ.గ్రామ అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు, అంగన్వాడికి ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

# జికెఓసి మరియు ఎంవిటిసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం..







**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు - 19)** సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం గారి ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని ఉదయం జికెఓసి నందు జీకే ఓసి ఏరియా స్టోర్స్ ఉద్యోగులకు మరియు సాయంత్రం ఎంవిటిసి నందు ఎంవిటిసి లోని ట్రైనింగ్ ఉద్యోగులకు, అప్రెంటిస్ అభ్యర్థులకు అలాగే సివిల్ డిపార్ట్మెంట్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, రుద్రంపూర్ డిస్పెన్సరీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూతేదీ. 12.08.2025 నుండి 14.08.2015 వరకు మరియు 16.08.2025 18.08.2025 రోజులలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా ఈరోజు ఉదయం జీకే ఓసి నందు జీకే ఓసి ఏరియా స్టోర్స్ ఉద్యోగులకు సాయంత్రం ఎంవిటిసి నందు ఎంవిటిసి లోని ట్రైనింగ్ ఉద్యోగులకు, అప్రెంటిస్ అభ్యర్థులకు అలాగే సివిల్ డిపార్ట్మెంట్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, రుద్రంపూర్ డిస్పెన్సరీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం జీ.వి.కోటిరెడ్డి, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఐ.వి.ఎస్.బి లక్ష్మణ మూర్తి , మేనేజర్ ఎస్. శ్రీరామచంద్ర మురళి, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ ఎం.రమేష్, ఎంవిటిసి మేనేజర్ జి.లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యూ. అభిలాష్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని వర్క్ షాప్ నందు మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం ఏర్పాటు చేయడమైనది

**ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్..**







**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు-19)** సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ నందు మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం ఏర్పాటు చేయడమైనది, ఈ సమావేశానికి ఎస్.ఓ.టు, జి.ఎం, కోటి రెడ్డి గారు, ఏ.జీ.ఎం (ఈ%డ%ఎం) సూర్యనారాయణరాజు గారు, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ గారు, డీజీఎం (పర్సనల్ ) మోహన్ రావు గారు, డీజీఎం ఐఈడి యోహాన్ గారు, నాగభూషణం గారు, ఎఫ్%డ% డి, రమేష్ గారు వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్ గారు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష గారు, ఐఎన్టియుసి నాయకులు ఎస్డి. యాకుబుద్దీన్ గారు,మెంగని.అశోక్ గారు సంఘవిర ఐమన్స్ గారు, వెంకట్ స్వామి, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొని, ఈ యొక్క మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కంపెనీ యొక్క దిశా నిర్దేశం సూచనలు సలహాలు పాటించే విధంగా చూడాలని, ప్రొడక్షన్ పెంచే విధంగా 8 గ" పనిచేసే విధంగా చూడాలని, సమయపాలన పాటించడం వలన కంపెనీ నష్టపోకుండా లాభాలు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, వర్క్ షాప్ సంబంధించి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన వర్క్ షాప్ నందు కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా క్యాంటీన్, ఆర్ఓ వాటర్ ప్లాంట్ సరిగా పని చేయకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి, అలాగే స్టేజ్ తయారయింది దానిమీద రేకులు వేస్తే స్టేజి పని పూర్తవుతుంది, అలాగే మెయిన్ గేట్ నుండి లోపటివరకు వాటర్ ఆగడం మూలాన జారిపడే అవకాశాలు ఉన్నందున వర్క్ షాప్ చుట్టూ డ్రైనేజీలు కట్టే విధంగా చూడాలని, అలాగే కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి సిహెచ్పికి వెళ్లి పని చేయడానికి ఒక పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడమైనది, అలాగే వర్క్ షాప్ నందు ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయగలరని, మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఉద్యోగుల తరఫు నుండి కోరడమైనది, మైన్స్, ఓపెన్ కాస్టు మరియు డిపార్ట్మెంట్ల ద్వారా వచ్చే మిషనరీలను, త్వరగా రిపేర్ చేసి పంపించే విధంగా కృషి చేస్తున్నము, ముఖ్యంగా మ్యాన్ పవర్, అనారోగ్యంతో 50 సంవత్సరాలు దాటిన వాళ్ళే ఎక్కువ ఉండడంతో హార్ట్ పేషెంట్స్ మరియు మోకాళ్ళ నొప్పులు ఎక్కువ ఉండటం వల్ల కొంత ఇబ్బంది పడుతూ కూడా వర్క్ షాప్ ఉద్యోగులు, ముఖ్యంగా పంపులు కానివ్వండి మోటార్స్, గేర్ బాక్సు కానివ్వండి క్రషర్ కి సంబంధించిన ప్రతి పనిని వర్క్ షాప్ నందు సేఫ్టీగా చేసి ఇవ్వడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఉద్యోగులదరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

**ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి:**
**- రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.**
**....జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్.**





**నమస్తే భారత్ / కొడంగల్(మద్దూరు) :**మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ మద్దూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఎస్పీ పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు,పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నా యి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలో సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి, సమస్యలు తెలుసుకొని సమాచారన్ని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు.ప్రజల సమస్యలకు తక్షణ స్పందన తోపాటు, మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది ఉన్నారు.

# షాద్ నగర్ లో ఎరువుల షాప్ లపై ఆకస్మిక తనిఖీ






## రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్19:** మంగళవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి సార్ షాద్ నగర్ లోని పరిగి రోడ్డు ఈడెన్ ప్లాజా దగ్గర ఉన్న మనగ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్ ను మరియు ఈ పాస్ మెషీన్ ను పరిశీలించడం జరిగింది. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది . అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించమని అధికారులకు చెప్పడం జరిగింది మరియు రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఏవో టెక్నికల్ శోభారాణి ,మన గ్రోమోర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భీమశంకర దేవాలయ ఆవరణలో బోరు ఏర్పాటు: రాజ్ కుమార్ రెడ్డి

**-బాపన్ పల్లి భీమశంకర దేవాలయ ఆవరణలో బోరు ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్**



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భీమశంకర దేవాలయ ఆవరణలో సొంత ఖర్చులతో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నీటి బోరు ఏర్పాటుకు గ్రామస్థులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి బోరునీటి పనులను ప్రారంభించారు. నూతన బోరునీటి పనులను చేపట్టగా, భారీగా నీరు వచ్చాయని ఆయన తెలిపారు. దీంతో గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం అనంతరం దేవాలయానికి వచ్చే భక్తులు కాళ్లు కడుక్కునేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నారని దేవాలయ నిర్వాహకులు తమ దృష్టికి తీసుకురాగా, దేవాలయ ఆవరణలో నూతన బోరును వేయించడం జరిగిందన్నారు. ఇప్పటికీ పలు దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, వై.సంతోష్, అధిక సంఖ్యలో గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

**-నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.**
**-ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి.**
**-రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.**
**-జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐ పియస్**





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు.మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీ గారికి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు, నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. 24ని7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి.ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బీట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు

**-తెలంగాణ గౌడ సేవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తలుపునూరి రమేష్ గౌడ్**





**నమస్తే భారత్:- సికింద్రాబాద్:**అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చివరి శ్వాస వరకు పోరాడిన ధీశాలి బహుజనుల ఆత్మగౌరవ రక్షణకు రాజ్యాధికారమే సమాధానమని విశ్వసించి మొఘల్ దురాగతాలను ఎదిరించి నిలిచిన తెలంగాణ విప్లవ తేజం గోల్కొండ మహారాజు శ్రీ శ్రీ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మరియు ట్యాంక్ బండ్ పైన ఖిలా షాపూర్, జనగామ లో శ్రీ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయ ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా.శ్రీ రా%శీ%చందర్ రావు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ జాతీయ కౌన్సిల్ మెంబెర్.శ్రీ గంధ మల్ల ఆనంద గౌడ్ బిజెపి ఓబిసి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మహావీరునికి నివాళులర్పించారు.జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి ఓబీసీ రాష్ట్ర గీత సెల్ నాయకులు వెంకటేష్ గౌడ్,తోలుపునూరి రమేష్ గౌడ్,యల్మకంటి మీరయ్య గౌడ్,తిరుమల క్రిష్ణ గౌడ్,రాగుల కిరణ్ కుమార్ గౌడ్ బూర మసూల్ గౌడ్, పాల్గొని నివాళులర్పించారు ఈ జయంతి ఉత్సవాల్లో తెలంగాణ గౌడ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తోలుపునూరి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ లో జరిగాయి పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డమీద శ్రీనివాస్ గౌడ్, చిత్రాల కుమార్ గౌడ్, యేల్లవర్తి శ్రీనివాస్ గౌడ్, ఎం శ్రీనివాస్, సంతోష్, లక్ష్మీకాంత్, శేఖర్ మరియు గౌడ సోదరులు జయంతి ఉత్సవాల్లో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ 375. వ.జయంతి సందర్భంగా కవాడిగూడ గౌడ సంఘం ఆఫీసులో వారి స్మృతికి ఘన నివాళులు అర్పించిన తోలుపునూరి రమేష్ గౌడ.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు లోడ శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, నవీన్ గౌడ్,జహంగీర్ గౌడ్ పాల్గొన్నారు.బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఇంత గొప్పగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బహుజన నాయకులకు వివిధ పార్టీల నాయకులకు గౌడ సంఘాల నాయకులకు గౌడ సోదరులకు బహుజన సోదరులకు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలంగాణ గౌడ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తోలుపు నూరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవాలు పది రోజుల ముందు నుండే ఘనంగా నిర్వహించాలని. వివరించారు రాష్ట్ర మొత్తం లో పాపన్న గౌడ్ ఉత్సవాలు జరిపిన ప్రతి ఒక్కరికి మరియు వివిధ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి సైతం లెక్కచేయకుండా రెండోవ వార్డు సమస్యలను తెలుసుకున్న

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 19:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ రెండో వార్డులో వర్షానికి సైతం లెక్కచేయకుండా స్థానిక నాయకులతో కలిసి రెండవ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజల సంక్షేమం మరియు పట్టణాభివృద్ధే నా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, మెరుగైన రవాణా సౌకర్యం, సుఖవంతమైన ప్రయాణ వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానని, షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రెండవ వార్డుల్లో పర్యటించి, శానిటేషన్ పరిస్థితులు, రోడ్ల స్థితిగతులను పరిశీలించి, ప్రజా సమస్యలపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,బచ్చలి నరేష్,అందే మోహన్ ముదిరాజ్, బచ్చలి రమేష్, ఖదీర్, రమేష్ గౌడ్, మాధవలు యాదవ్,శ్రీను నాయక్, మురళీమోహన్ మసూద్ ఖాన్ రవితేజ,శంకర్, శంకర్,భగవాన్ దాస్, మంగ అశోక్, మంగ మధు, తిరుపతి గౌడ్,ముబారక్ అలీ ఖాన్, యాదగిరి,మహబూబ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ను ఆమె ఆదేశించారు.

# ఘనంగా కేశంపేట చర్ల మైసమ్మ బోనాలు

**బోనాల వేడుకల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్19:** కేశంపెట గ్రామంలో చర్ల మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ఆ తల్లిని దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న అనంతరం బోనాల వేడుకల సందర్భంగా డప్పు వైద్యాల మధ్య పోతురాజుల సందడితో ఎమ్మెల్యే భక్తుల కోరిక మేరకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి కలెక్టర్




**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తనకు తెలపాలని కలెక్టర్ వైద్యులను కోరారు. ఈ సందర్భంగా,సదరం క్యాంప్ కై వచ్చిన వారితో మాట్లాడిసదరం క్యాంప్ సిబ్బంది రాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా ఆలస్యం అయిందని కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకొచ్చారు. అలాగే ఆసుపత్రి లో సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపి ఎంత మంది వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.సి టి స్కాన్,ఎక్సారే గదులను సందర్శించారు.ఈ సందర్భంగా తనిఖి సమయం లో డ్యూటీ డాక్టర్ జి ఆదిత్య, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ ప్రకాష్, డాక్టర్ రాఘవేందర్ అర్.యం ఓ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు ఉన్నారు.

# సెప్టెంబర్ 1 నుండి నూతన బార్ పాలసీ

**వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు**



**నమస్తే భారత్, పాలకొల్లు, ఆగస్టు 19 :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన బార్ పాలసీ సెప్టెంబర్ 1వ తేదీ నుండి అమలు కానున్నట్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. నూతన బార్ పాలసీ ప్రకారం మూడు సంవత్సరాలు (2025 -2028 ) కు సంబంధించి పాలకొల్లు పట్టణానికి ఓపెన్ కేటగిరీలో 6 బార్ లకు గాను నోటిఫికేషన్ వెలువడింది. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవాలని సీఐ తెలిపారు. ఒక్కొక్క దరఖాస్తుకు రుసుము రూ.5 లక్షలు మరియు అప్లికేషన్ ప్రాసెసింగ్ రుసుముగా రూ.10 వేలు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.అదేవిధంగా డ్రాలో బార్ దక్కించుకున్నవారు ఓపెన్ కేటగిరీ బార్ కు రూ.55 లక్షలు సంవత్సర కాలానికి రుసుముగా నిర్ణయించడమైనదని పాలకొల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ఈ పాలసీలో బార్ ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు సమయం నిర్ణయించిన్నట్లు, బార్ లైసెన్సు ఫీజు 6 వాయిదాలలో చెల్లించవలసి ఉంటుందని, మిగిలిన వివరాలకు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించాలని, పాలకొల్లు అర్బన్ లో గీత కులాలకు ఒక బార్ రిజర్వ్ చేయబడిందని, పూర్తి వివరాలకు పాలకొల్లు ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సిఐ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 77
Wednesday,august,20,2025
బుధవారం,
ఆగస్టు 20, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ప్రత్యేక టీకా వేయించుకునేలా తల్లిదండ్రులు సహకరించాలి:డాక్టర్ ఎం. నవ్య జీవన్



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -19 :** పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో వ్యాక్సిన్ వేయించుకోని వారికి అన్ని స్కూల్స్, కాలేజీలలో 18వ నుండి 23వ తేదీ వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 5 నుండి7 సంవత్సరముల పిల్లలకు డి. పి.టి బూస్టర్ డోసు.10, 16 సంవత్సరములు పూర్తయిన పిల్లలకు టి. డి వ్యాక్సిన్ వేయించుకోవాలని. ఈ కార్యక్రమనకు అన్ని ఏర్పాట్లు చేసామని. వ్యాక్సిన్ సిద్ధంగా ఉన్నదని .విద్యాశాఖ. పంచాయతీరాజ్ శాఖ. అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డాక్టర్ నవ్య జీవన్ తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు వ్యాక్సిన్ ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్. పి. ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. ఏ ఎన్ ఎం లు. ఎం ఎల్ హెచ్ పి లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టల్ ప్రహరి గోడను కుదించి నిర్మిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



**నమస్తే భారత్ / కొడంగల్ :**కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నూతన ప్రహరీ గోడ మంజూరు కాగా దాన్ని కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తులు పాత ప్రహరీ గోడను కూల్చి కట్టే క్రమంలో రెండు గంటల భూమిని వదిలి నూతన ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైహిపాల్ మరియు మండల బిఆర్ఎస్ నాయకులు మరియు విద్యార్థి నాయకులు యువకులు నిర్మాణ పనులను అడ్డుకొని దౌల్తాబాద్ మండల తహసిల్దార్ కు సదరు కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బీములు మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకీరప్ప, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోక ఆశప్ప, అధికార ప్రతినిధి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ లు అశోక్, బాలరాజ్, మహిపాల్, రమేష్, పట్నం భీమ్ రెడ్డి, బాలరాజ్, మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి బాలిక హత్య కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సంచలన సృష్టించిన కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర మర్డర్ కేసులో కీలక పురోగతి చోటుచేసు కుంది. ఒక అనుమాతుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బాలిక ఉంటున్న బిల్డింగ్‌లోనే అద్దెకు ఉంటున్న సంజయ్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బాలిక సహస్ర హత్య తరువాత సంజయ్ అక్కడకక్కడే అనుమానాస్పదంగా తిరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆ అనుమానంతో సంజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటరిగా ఉన్న 11 ఏళ్ల బాలిక సహస్రని గుర్తుతెలియని వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. బాలిక గొంతుకోసి.. ఆపై కడుపులో పొడిచి కిరాతకంగా చంపేశాడు. అయితే ఈ కేసు దర్యాప్తులో భాగంగా చుట్టుపక్కల ఉన్న వందల సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. దుండగుడు ఇంట్లో చొరబడి బాలికపై లైంగిక దాడికి పాల్పడేందుకు ప్రయత్నించి ఉంటాడని.. తప్పించుకోవడానికి ప్రయత్నించిన బాలిక ప్రతిఘటించడంతోనే నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# పండగలకు భారీ బందోబస్తు

**- అధికారుల సమీక్షా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు**

**హైదరాబాద్:** వినాయక చవితి, మిలాద్ ఉల్ నబీ పండగల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబుఅధికారులను ఆదేశిం చారు. కమిషర్ కార్యాలయంలో సోమ వారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసే గణేశ్ మండపాల వద్ద భద్రత, బందోబస్తు, ఏర్పాట్లపై సమీక్షిం చారు.గణేష్ ఉత్సవాల సమయంలోనే మిలాద్ ఉన్ నబీ పండగ వస్తుందని, ఈ సమయంలో నిర్వహించే ర్యాలీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేశ్ మండపాల వద్ద విద్యుత్ వంటి ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కోరారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి : తేలప్రోలు రాధాకృష్ణ

**మధిర, ఆగస్టు 19 :** ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కరం కోసం ఈ నెల 25న చేపట్టే ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు తేలప్రోలు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మధిరలో ఆశావర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఆస్పత్రి ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ% ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు అండగా నిలవాలని కోరారు.

# రూ.15 వేలకు ఆశపడి

**- ఏసీబీకి పట్టుబడి వికారాబాద్ మున్సిపల్ అధికారి అవినీతి బాగోతం**

**వికారాబాద్ :** వేలకు వేల రూపాయల జీతం పొందుతూ రూ.15 వేలు లంచానికి ఆశపడిన ఓ మున్సిపల్ అధికారి ఏసీబీ చిక్కాడు. వికారాబాద్ జిల్లాతాండూరు మునిసిపల్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం దాడి చేశారు. ఈ రోజు తాండూరు మునిసిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో రెవెన్యూ అధికారి(ఆర్ఓ)గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.గత మునిసిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసిన ఇర్షాద్ తన వార్డు పరిధిలో ఒక ఇంటికి నెంబర్ కేటాయించాలని ఆర్ఓ రమేష్ ను ఆశ్రయించారు. ఒక ఇంటికి నెంబర్ కేటాయించేందుకు రూ.20 వేలు ఇవ్వాలని వికారాబాద్ మునిసిపల్ ఆర్ఓ రమేష్డిమాండ్ చేశారు. ఇందులో రూ.15 వేలు లంచంగా ఇస్తానని బాధితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.వారి సూచన మేరకు తాండూరు మునిసిపల్ కార్యాలయం లో రమేష్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అయితే ఏసీబీ దాడుల సమాచారం తెలిసిన వెంటనే కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న అధికారులు..

# యూరియా సరపరాపై స్పెషల్ ఫోకస్

**స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ.**

**నమస్తే భారత్ :-మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కు అనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపించామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా లో యూరియా ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ల ప్రత్యేక్షపర్యవేక్షణలో అధికారయంత్రాంగం ముందుకు సాగుతోంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు..యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన హెచ్చరించారు.సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు.అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్ద ని తెలిపారు, కొంత మంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయిలో టాస్ఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు,ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు.సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు,మీ. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు.ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం



జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు. పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అన్ని మండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వం,అధికారయంత్రాంగం కృషి చేస్తుందని,ప్రతి మండలానికి యూరియా లోడ్‌లు వస్తాయని, రైతులు కొంత సంయమనంతో వ్యవహరించాలని కోరారు

# అవసరానికి మించి రైతులు యూరియాను నిల్వ పెట్టుకోవద్దు

**ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**

**నమస్తే భారత్ :-కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా కొరతపై జరిగిన సమీక్షలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.మరిపెడ డివిజన్ పరిధి లో ఇప్పటివరకు 6,400 మెట్రిక్ టన్నుల యూరియాను రైతాంగానికి అందించడం జరిగిందని, 170 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి రాను%శీ%దని ఇది సొసైటీల ద్వారా రైతాంగానికి పంపిణీ చేయడం జరుగుతుందని, తొందరపడి రైతులు అవసరానికి మించి యూరియాను నిలువలు పెట్టుకోవద్దని,విడతల వారిగా రైతులకు కావలసినంత యూరియా ప్రభుత్వ విప్ రామచంద్ర



నాయక్ చొరవతో వ్యవసాయ శాఖ అందించడానికి కృషి చేస్తుందని, కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా త్వరితగతిన విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది కాబట్టి రైతులు ఆందోళన చెందవద్దని కోరారు పంటలకు రెండవ విడతలో నానో యూరియాను వాడటం వల్ల అధిక దిగుబడి రావడానికి అవకాశాలు ఉంటాయని, అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులలో కూడా యూరియా మిశ్రమం ఉంటుంది కాబట్టి నేరుగా అధిక యూరియా వాడకాన్ని రైతాంగం తగ్గించడం వల్ల భూసారం పెరిగి చీడ పీడల నుండి పంటలను రక్షించుకోవచ్చు అని కోరారు ఈ సమీక్షలో మండల వ్యవసాయ అధికారి జి నర్సింహారావు, ఏ ఏ ఓ లు రాజేశ్వరి ,దేవ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నరు : శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వీ శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వృత్తి కులాలకు ఏవైనా వరాలు ప్రకటిస్తారని అంతా ఆశించారని, పాపన్న గురించి కొన్ని మంచి మాటలు మాట్లాడతారని అనుకున్నామని, కానీ అలా జరగలేదని అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.‘సీఎం రేవంత్ ఎక్కడకు వెళ్లినా కేసీఆర్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. రాత్రి నిద్రలో కూడా సీఎం రేవంత్ కేసీఆర్‌నే కలవరిస్తున్నారు. ప్రతి దానికి కేసీఆర్ కారణం అనడం తప్ప రేవంత్ చేసిన మంచి పని ఏదీ లేదు. ఎన్నికల్లో గౌడ సోదరులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది. ఆ హామీల అమలు గురించి మాట్లాడకుండా రేవంత్ వేరే విషయాలు మాట్లాడుతున్నారు. ఎన్నికలప్పుడూ అబద్దాలే, ఇప్పుడూ అబద్దాలేనా..?’ అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ‘కేసీఆర్ యాభై శాతంలోపు రిజర్వేషన్లకు చట్టం తెచ్చారని రేవంత్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. కానీ కేసీఆర్ 62 శాతం రిజర్వేషన్ల కోసం ప్రయత్నించారు. సుప్రీంకోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకున్నది కాంగ్రెస్ నేతలే. కాంగ్రెస్ నేతలు స్వప్నారెడ్డి, గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు యాభై శాతం క్యాప్ విధించేందుకు కారణమయ్యారు. రిజర్వేషన్ల క్యాప్‌కు కాంగ్రెస్ నేతలు కారణం కాదని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్




అగ్రనేతలైన రాహుల్‌గాంధీ, సోనియాగాంధీల మీద ఒట్టేసి చెప్పగలరా..? అని మాజీ మంత్రి నిలదీశారు.‘రేవంత్ అబద్దాలను నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. 20 నెలల్లో 700 మంది గీత కార్మికులు వివిధ ప్రమాదాల్లో మరణించారు. వారికి ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదు. వైన్ షాపుల్లో గౌడ సోదరులకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ఆ హామీని అమలు చేసే దమ్ములేక కేసీఆర్‌పై నెపం నెడుతున్నారు. కులవృత్తులకు కేసీఆర్ హయాంలో అమలైన పథకాలను ఇపుడు తుంగలో తొక్కారు’ అని ఆరోపించారు.‘ సర్వాయి పాపన్న పాలించిన ప్రాంతాలను మైనింగ్‌కు అప్పజెప్పామని రేవంత్ నిరాధార ఆరోపణ చేశారు. పాపన్న పాలించిన ప్రాంతాలను పురావస్తు శాఖకు అప్పగిస్తూ జీవో ఇచ్చింది కేసీఆర్ పాలనలోనే. రేవంత్ హయాంలోనే పాపన్న పాలించిన ప్రాంతాలను మైనింగ్‌కు ఇచ్చారు. ఆ మైనింగ్‌ను కాంగ్రెస్ నేతలకే అప్పగించారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు పెట్టలేదు’ అని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.‘పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని రేవంత్ గౌడ్ అని సంబోధించిన విషయాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రస్తావించారు. కల్తీ కల్లు పేరుతో గౌడ సోదరులను జైల్లో పెట్టినందుకు పీసీసీ చీఫ్ సీఎం రేవంత్‌ను రేవంత్ గౌడ్ అని పిలిచారా..? గౌడ సోదరులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయనందుకు రేవంత్ రెడ్డి రేవంత్ గౌడ్ అయ్యారా..’ అని మండిపడ్డారు‘ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం తెచ్చి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. అబద్దాలు తగ్గించి హామీల అమలుపై దృష్టి సారించాలి. మంచి పనులకు క్రెడిట్ తీసుకుని, చెడ్డ పనులకు కేసీఆర్ కారణమంటే ఊరుకునేది లేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి’ అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నేత గౌతం ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోకి కొత్త రకం గంజాయి - కిలో ధర ఏకంగా రూ.కోటి

**హైదరాబాద్:** ఒక్క గ్రాము రూ.10 వేలు. ఈ లెక్కన కిలో అయితే ఏకంగా రూ.కోటి మరి. ఇదేదో బంగారం, అంతకంటే ఖరీదైన వస్తువు విలువ అనుకుంటున్నారా కాదు. విదేశాల నుంచి హైదరాబాద్ నగరానికి అక్రమంగా వస్తున్న కొత్త రకం గంజాయి ధర. రాజధానిలో ఇప్పటివరకూ గంజాయి, డ్రగ్స్ పట్టుబడుతుండగా కొత్తగా హైడ్రోపోనిక్ గంజాయి నార్కోటిక్స్ బ్యూరో వంటి దర్యాప్తు సంస్థలకు చిక్కుతోంది. మత్తు పదార్థాలకు పెరుగుతున్న డిమాండ్‌తో అంతర్జాతీయ డ్రగ్ ముఠాలు ఈ మత్తు పదార్థాన్ని గుట్టుగా నగరంలోకి ఎలాగోలా చేరవేస్తున్నాయి.నెల రోజుల్లోనే రూ. 53 కోట్ల గంజాయి స్వాధీనం : ఇప్పటికే ఆంధ్రా- ఒడిశా (ఏఓబీ) సరిహద్దులు, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి గంజాయి, ముంబయి, గోవా, బెంగళూరు నుంచి డ్రగ్స్ రవాణా జరు గుతుండగా ఏకంగా విదేశాల నుంచి ప్రత్యేకంగా గంజాయి రావడం పోలీసులకు కొంత ఆందోళన కలిగిస్తోంది. కేవలం నెల రోజుల వ్యవధిలో శంషాబాద్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో రూ.53 కోట్ల విలువైన గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకోవడం రికార్డు. తనిఖీలను దాటుకుని వినియోగదారులకు చేరుతున్న సరకు అంతకు రెట్టింపు ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.హైడ్రోపోనిక్ గంజాయి అంటే : గంజాయి



సరఫరాదారులు సాధారణంగా ఆ మొక్కల్ని మారుమూల ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా నేలపై సాగు చేస్తుంటారు. పంట చేతికి రావడానికి కనీసం 4 నెలలు, అంతకంటే ఎక్కువ సమయం పడుతుంది. అయితే ఇక్కడ హైడ్రోపోనిక్ గంజాయిని మట్టికి బదులు ప్రయోగశాలల్లో (ల్యాబ్) పెంచుతారు. ఎవరికీ తెలియని రహస్య ప్రాంతాల్లో ల్యాబ్‌లు ఏర్పాటు చేసి, ఉష్ణోగ్రతను కంట్రోల్? చేసే విధానంలో సూక్ష్మ పోషకాలున్న ద్రవ పదార్థాలను మొక్కలకు అందిస్తుంటారుమత్తు శాతం ఎక్కువ : దీనివల్ల గంజాయి మొక్క అనుకున్న దాని కంటే వేగంగా పెరిగి పంట చేతికొస్తుంది. ప్రత్యేక పద్ధతుల్లో పోషకాలు అందించడం ద్వారా ఇందులో మత్తు శాతం సాధారణం కన్నా ఎక్కువగా ఉంటుంది. మాములు గంజాయితో పోలిస్తే హైడ్రోపోనిక్ గంజాయిలో 30 శాతం మత్తు అధికంగా, కొకైన్‌తో సమానంగా ఉంటుందని కొంతమంది పోలీసులు చెబుతున్నారు.విదేశాల నుంచి దిగుమతి : ఈ కొత్త రకం మత్తు పదార్థం విదేశాల నుంచి అంటే ముఖ్యంగా థాయ్‌లాండ్ దేశం నుంచి వస్తోంది. ఇటీవల రెండుసార్లు పట్టుబడ్డ సరకు అక్కడి నుంచే వచ్చినట్లు పోలీసు అధికారులు గుర్తించారు. కొన్ని దేశాల్లో గంజాయి సాగుపై నిషేధం లేకపోవడంతో స్మగ్లింగ్ ముఠాలు దీన్ని ఆసరా చేసుకుని ముఖ్యంగా మహిళలతో భారత్‌కు రవాణా చేయిస్తున్నాయి.ఇటీవల పట్టుబడిన ఉదంతాలు30 జులై 2025 : శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని బ్యాగుల్ని తనిఖీ చేయగా, ఏకంగా 40 కిలోల గంజాయి సరకు పట్టుబడింది.12 ఆగస్టు 2025 : విమానాశ్రయంలో ప్రయాణికురాలి లగేజీని చెక్? చేయగా రూ.13 కోట్ల విలువైన 13 కిలోల సరకు చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు. దీన్ని థాయ్?లాండ్? దేశం రాజధాని బ్యాంకాక్ నుంచి తీసుకొస్తున్నట్లు గుర్తించారు.

# రెండు రోజులు మూడు ఘటనలు కరెంటు షాక్‌తో ఎనిమిది మంది మృతి

**హైదరాబాద్:** పండుగల వేళ హైదరాబాద్‌లో వరుసగా విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రెండు రోజుల్లో మూడు కరెంట్ షాక్‌తో ఎనిమిది మంది మరణించగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నది. కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరు గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ చనిపోయారు. దీంతో రామంతాపూర్



ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు పెరిగింది.మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ఇద్దరు యువకులు.. ధోని (21), వికాస్ (20) మరణించారు. చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని తీసుకొని వెళ్తున్నారు. ఈ క్రమంలో విగ్రహానికి కరెంటు వైరు తగలడంతో దానిని కర్రతో పైకి లేపడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ కొట్టడంతో ఇద్దరు మరణించారు. వీరితో వెంట ఉన్న మరో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి.

# పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలి మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు






భారత మాజీ క్రికెటర్ కేదార్ జాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరించాలంటూ భారత జట్టుకు ఆయన విజ్ఞప్తి చేశాడు. "భారత జట్టు ఈ మ్యాచ్ ఆడకూడదు. ఇది జరగకూడదనేది నా అభిప్రాయం మాత్రమే కాదు. నేను నమ్ముతున్న విషయం. భారత జట్టు ఎక్కడైనా పాకిస్థాన్‌ను ఓడించగలదు. కానీ, ఈ మ్యాచ్ అసలు జరగకూడదు' అని జాదవ్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో అభిమానుల మధ్య చర్చలు జోరుగా సాగుతున్నాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి.. ఆ తర్వాత భారత్ –పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో భారత జట్టు పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకూడదని మాజీ ఆటగాళ్లు, అభిమానులు కలిసి బీసీసీఐకి విజ్ఞప్తి చేస్తున్నారు. కేదార్ జాదవ్‌కు ముందు మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సహా పలువురు మాజీలు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరుగనున్నది. బీసీసీఐ ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్నది. భారత్ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆడనున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ జరుగుతుంది. అయితే, ఈ మ్యాచ్‌పై ఇప్పటికీ స్పష్టత లేదు. ఇండియా–పాకిస్థాన్ మధ్య రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా, 2027 వరకు ఇరు జట్లు న్యూట్రల్ వేదికలపై మాత్రమే మ్యాచ్‌లు ఆడేందుకు ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే గత మార్చిలో జరిగిన చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం వహించినప్పటికీ, భారత్ తమ మ్యాచ్‌లన్నిటిని దుబాయ్‌లోనే ఆడి, విజేతగా నిలిచింది. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీసీఐ ఏ నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.ఒక దేశంగా.. మన దేశ భద్రత, సైనికుల ప్రాణాలు, జాతీయ గౌరవానికి ప్రాముఖ్యత ఇవ్వాల్సిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తరుణంలో ఆ దేశంతో సాధారణ స్థాయిలో క్రీడలు జరుగడం భావోద్వేగపూరితంగా, నైతికంగా సరికాదని పలువురు పేర్కొంటున్నారు. క్రికెట్ వంటి ఆటలు దేశాల మధ్య పాజిటివ్ రిలేషన్స్‌ని పెంచగలవు అనేది వాస్తవమే. కానీ, ఉగ్రవాదానికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మద్దతు ఇచ్చే దేశంతో సంబంధాలు కొనసాగించడాన్ని ఆటగాళ్లు, అభిమానులు కలిససామా న్య ప్రజలతో పాటు మాజీ క్రికెటర్లు సైతం తీవ్రంగా వ్యతిరేకించడంలో అర్థం ఉందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. అయితే ఆటగాళ్లకు, ఫ్యాన్స్‌కి ఇది ఒక ప్రతిష్టాత్మక పోరు. కోట్లాది మంది టీవీలకు అతుక్కుపోయి మ్యాచ్‌ని చూస్తుంటారు. క్రికెట్‌ను పూర్తిగా రాజకీయానికి వేరుగా చూడాలన్న వాదనలు ఉన్నాయి. ఉగ్రవాద దాడుల నేపథ్యంలో ఆ దేశంతో మ్యాచులు ఆడకూడదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన ప్రపంచ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లోనూ టీమిండియా మాజీ ఆటగాళ్లతో కూడిన జట్టు పాకిస్తాన్‌తో ఆడేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ దేశంతో మ్యాచ్ ఆడేది లేదని యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు తేల్చిచెప్పింది.

# భారత చీఫ్‌కోచ్‌గా ధోని



ముంబై : భారత క్రికెట్ జట్టు చీఫ్ కోచ్‌గా మహేంద్రసింగ్ ధోనీ అయితే బాగుంటుందని మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో టీమ్‌ఇండియా మిశ్రమ ఫలితాలు సాధిస్తుందని, ధోనీ కోచ్ అయితే పరిస్థితిలో మార్పు రావచ్చని అన్నాడు. 2021 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియాకు మెంటార్‌గా వ్యవహరించిన ధోనీ.. ఐపీఎల్‌లో చెన్నైకి సారథ్యం వహిస్తున్న కారణంగా కోచింగ్ బాధ్యతలకు దూరంగా ఉంటున్నాడని తెలిపాడు. 'టీమ్‌ఇండియాకు కోచ్‌గా పని చేసేందుకు అతను ఆసక్తితో ఉన్నట్లు అనుకోవడం లేదు. కోచింగ్ అనేది క్లిష్టమైనది. సంవత్సరంలో దాదాపు 10 నెలలు కుటుంబానికి దూరంగా గడపాల్సి ఉంటుంది. అందుకే చాలా మంది క్రికెటర్లు కోచింగ్ వైపు మొగ్గుచూపడం లేదు. దేశ క్రికెట్‌కు ఏమైనా చేయాలనుకుంటే ధోనీ కోచ్‌గా వస్తే బెటర్' అని అన్నాడు.


# ఆటే ముఖ్యమని ప్రధానిని కూడా కలవలేదు

**– గవాస్కర్‌పై కర్సన్ ఘావ్రీ ప్రశంస**



**న్యూఢిల్లీ:** మ్యాచ్‌కు ముందు ఓ దేశ ప్రధాని ఆటగాళ్లను కలుసుకునేందుకు వస్తే.. ఎవరైనా ఉద్వేగంతో ఎదురుచూస్తారు. కానీ భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం తనకు ఆటే ముఖ్యమంటూ మైదానంలోకి వెళ్లాడట. ఈ విషయాన్ని సన్నీ సహచరుడు, మాజీ పేసర్ కర్సన్ ఘావ్రీ వెల్లడించాడు. "ఢిల్లీలో ఆస్ట్రేలియాతో టెస్టు మ్యాచ్‌కు ముందు అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఆటగాళ్లను కలుస్తాం ని సమాచారం వచ్చింది. కానీ ఆయన రావడం ఆలస్యం కాగా అప్పటికే టాస్ పూర్తయి భారత్ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమైంది. గవాస్కర్ ప్యాడ్లు కట్టుకుని సిద్ధంగా ఉన్నాడు. అప్పుడే డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చిన రాజ్‌సింగ్ దుంగార్పూర్ 'ప్రధాని వచ్చారు. మీరందరూ రండి. మూడు నిమిషాల్లో వచ్చేద్దాం' అని చెప్పాడు. అయితే సన్నీ మాత్రం 'మీరెళ్లండి.. నాకు నా బ్యాటింగ్, టీమ్ ముఖ్యం' అని అన్నాడు. బరిలోకి దిగి టీ బ్రేక్ వరకు ఆడాడు. అయితే ఆ రోజు ఆట చివర్లో ప్రధాని స్వయంగా గవాస్కర్‌ను కలుసుకునేందుకు మరోసారి రావడం విశేషం' అని ఘావ్రీ వివరించాడు.

# హెచ్‌సీఏ తాత్కాలిక చీఫ్ దల్జీత్‌పై సీఐడీకి ఫిర్యాదు




హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తాత్కాలిక అధ్యక్షుడు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్‌పై సీఐడీ చీఫ్ చారు సిన్హాకు ఆ సంఘం మాజీ కార్యవర్గ సభ్యుడు చిట్టి శ్రీధర్ ఫిర్యాదు చేశాడు. అమీర్‌పేట సీసీ, ఖాల్సా సీసీ అనే రెండు క్లబ్‌ల తరఫున దల్జిత్ 2018లో సంతకాలు చేసి చెక్‌లు ఇచ్చి, వార్షిక రెన్యువల్ ఫీజును చెల్లించాడని, ఇది మల్టిపుల్ క్లబ్‌ల కిందకు వస్తుందని శ్రీధర్ ఆరోపించాడు. లోథా నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు ఒక క్లబ్‌లోనే ఉండాలని, తాత్కాలిక అధ్యక్షుడిగా అతడికి కొనసాగే హక్కు లేదని, తక్షణమే దల్జీత్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఇదే ఫిర్యాదును హెచ్‌సీఏ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న రిటైర్డ్ జస్టిస్ నవీంరావు, అంబుడ్స్‌మన్‌కు కూడా ఈమెయిల్ ద్వారా పంపించానని తెలిపారు. బసవరాజు అమీర్‌పేట క్లబ్ నుంచి హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేయడానికి నిబంధనలను ఉల్లంఘించారని, అలాగే సునీల్ అగర్వాల్ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా ఉంటూ అతడి కుమారుడు హెచ్‌సీఏ తరఫున ఆడడం పరస్పర విరుద్ధ ప్రయోజనాల వస్తుందని శ్రీధర్ అన్నాడు.

# భారతీయుల కోసం ఓపెన్‌ఏఐ చౌకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ రూ. 399కే 'చాట్‌జీపీటీ గో'




భారతీయ వినియోగదారులకు ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐగుడ్ న్యూస్ చెప్పింది. 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చౌకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను మంగళవారం ప్రకటించింది. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ ద్వారా భారతీయ వినియోగదారులు అధిక వినియోగ పరిమితులు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్స్, ఎక్స్‌టెండెడ్ మెమరీ వంటి ప్రీమియం ఫీచర్లను తక్కువ ధరకే పొందవచ్చు.ఉచిత ప్లాన్‌తో పోలిస్తే 'చాట్ జీపీటీ గో'లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్‌లోడ్‌లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. అంతేకాదు, మెమొరీ కూడా ఉచిత ప్లాన్‌తో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు డిమాండ్ దృష్ట్యా.. చాట్‌జీపీటీ గో పేరుతో కొత్త సేవల్ని తీసుకొచ్చినట్లు సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతో పాటూ.. ఈ సబ్‌స్క్రిప్షన్‌కి యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని సంస్థ తెలిపింది.కాగా, భారత్‌లో ఇప్పటికే పలు ప్లాన్‌లు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. పవర్ యూజర్ల కోసం ఉద్దేశించిన 'చాట్‌జీపీటీ ప్లస్' ప్లాన్ ధర నెలకు రూ. 1,999గా ఉంది. ఇక నిపుణులు, ఎంటర్‌ప్రైజ్‌ల కోసం 'చాట్‌జీపీటీ ప్రో' ప్లాన్‌ను నెలకు రూ. 19,900 రుసుముతో అందిస్తోంది. వాటికి అదనంగా ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అందుబాటులో ఉండనుంది.


# యాపిల్ కళ్లు చెదిరే డీల్ బెంగళూరు కార్యాలయానికి రూ.1,000 కోట్లు అద్దె



భారత్‌లో ఐఫోన్ల తయారీని భారీగా పెంచడంపై దృష్టి సారించిన దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ సంస్థ.. తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. దేశీయంగా ఐఫోన్ ఉత్పత్తిని పెంచనున్నట్లు ఇప్పటికే యాపిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది.డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024–25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.


# రద్దయిన పాలసీల పునరుద్ధరణ

**అక్టోబరు 17 వరకు అవకాశం: ఎల్ఐసీ**




**న్యూఢిల్లీ:** ఏవైనా కారణాలతో ప్రీమియం చెల్లించలేక మధ్యలోనే రద్దయిన పాలసీల పునరుద్ధరణకు భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) గడువు ఇచ్చింది. ఇందుకోసం ఈ నెల 18 నుంచి అక్టోబరు 17 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపడుతోంది. పాలసీ షరతులకు లోబడి ఇంకా పాలసీ గడువు ఉండి, ప్రీమియం చెల్లింపులు ఆపేసిన ఐదేళ్ల లోపు పాలసీలకు మాత్రమే ఈ పునరుద్ధరణ వర్తిస్తుంది. ఇందుకోసం చెల్లించాల్సిన లేటు ఫీజుల్లోనూ రూ.5,000 పరిమితికి లోబడి 30 శాతం వరకు రాయితీ ఇస్తారు. ఇంకా పాలసీ గడువు ఉండి, మధ్యలో ప్రీమియం చెల్లించడం ఆపేసిన అన్ని నాన్–లింక్డ్ బీమా పాలసీలను ఈ గడువులోగా పునరుద్ధరించుకోవచ్చని ఎల్ఐసీ తెలిపింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు కల్పిస్తూ బంగారం ధర గత కొన్ని రోజులుగా తగ్గుతూనే ఉంది. నిన్నటితో పోలిస్తే నేడు కూడా బంగారం ధరలు మళ్లీ స్వల్పంగా తగ్గాయి. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,01,160గా ఉంది. వెండి ధర మాత్రం స్వల్పంగా పెరిగి రూ.1,17,000కు చేరుకుంది. ఇక 10 గ్రాముల ప్లాటినం ధర రూ.37,850గా ఉంది.దేశంలోని వివిధ నగరాల్లో బంగారం (24కే,22కే,18కే) ధరలు ఇలా..చెన్నై: ?1,01,160బీ ?92,730బీ ?76,680 ముంబయి: ?1,01,160బీ ?92,720బీ ?75,860 ఢిల్లీ: ?1,01,320బీ ?92,890బీ ?76,000 కోల్‌కతా: ?1,01,170బీ ?92,740బీ ?75,880 బెంగళూరు: ?1,01,170బీ ?92,740బీ 75,880హైదరాబాద్: ?1,01,170బీ ?92,740బీ ?75,880కేరళ: ?1,01,170బీ ?92,740బీ 75,880పుణె: 1,01,170 92,74 75,880వడోదరా: ?1,01,220బీ ?92,790బీ 75,920అహ్మదాబాద్: 1,01,220 ?92,790బీ 75,920వివిధ నగరాల్లో వెండి ధరలుచెన్నై: 1,27,100 ముంబయి: 1,17,100ఢిల్లీ: 1,17,100 కోల్‌కతా: 1,17,100బెంగళూరు: 1,17,100 హైదరాబాద్: 1,27,100కేరళ: 1,27,100 పుణె: 1,17,100వడోదరా: 1,17,100 అహ్మదాబాద్: ?1,17,100గత కొన్ని రోజులుగా బంగారం ధరలు తగ్గుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బంగారంపై టారిఫ్‌లు ఉండవన్న ప్రకటన ఊరనిచ్చింది. మరోవైపు, ఆర్బీఐ జోక్యంతో రూపాయి బలపడి బంగారం దిగుమతులు చవకగా మారాయి. దీంతో, దేశీయంగా ధరలు స్వల్పంగా తగ్గాయి. మరికొన్ని రోజుల పాటు ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 77
Wednesday,august,20,2025
బుధవారం,
ఆగష్టు 20, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# తెలుగు సినిమా పెద్ద దిక్కుగా చిరంజీవి
# పరిశ్రమ సంక్షోభంపై ప్రతినిధులతో చర్చలు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత 15 రోజులుగా నెలకొన్న వేతన వివాదాలు, కార్మికుల పని పరిస్థితులపై అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. పరిశ్రమ సమ్మె దిశగా వెళ్తున్న తరుణంలో, ఆయన తన నివాసంలో 24 క్రాఫ్ట్‌ల ప్రతినిధులతో ఒక అత్యంత కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఫిల్మ్ ఛాంబర్, ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యుల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన నేపథ్యంలో పరిశ్రమ వర్గాలన్నీ చిరంజీవి వైపు చూశాయి. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటలకు పైగా కొనసాగింది. కేవలం ఒక సినీ నటుడిగా కాకుండా, పరిశ్రమలో దశాబ్దాల అనుభవం ఉన్న పెద్ద దిక్కుగా ఆయన ఈ చర్చలను ముందుకు నడిపించారు. ప్రతి క్రాఫ్ట్ నుండి వచ్చిన ప్రతినిధులు తమ సమస్యలను, ఆందోళనలను విన్నవించుకోవడానికి చిరంజీవి పూర్తి సమయం ఇచ్చారు. ఈ చర్చల సందర్భంగా, పరిశ్రమ నాయకత్వానికి, కార్మికులకు మధ్య పెరుగుతున్న అంతరం పట్ల చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే, దాని వెన్నెముక అయిన కార్మికులను గౌరవంగా, మర్యాదగా చూడాలి



అని ఆయన నొక్కి చెప్పారు. శ్రమకు తగిన వేతనం, మెరుగైన పని పరిస్థితులు కల్పించడం వల్లనే పరిశ్రమ ముందుకు వెళ్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రతినిధులతో విన్న విషయాల ఆధారంగా.. చిరంజీవి నిర్మాతలు, కార్మిక సంఘాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చి, సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. టాలీవుడ్ క్లిష్ట సమయాల్లో చిరంజీవి లాంటి అగ్ర నటులు ముందుకు రావడం పరిశ్రమకు ఒక పెద్ద భరోసా అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బిగ్ అప్‌డేట్ రజనీకాంత్, కమల్ హాసన్‌లతో లోకేష్ కనగరాజ్ మల్టీస్టారర్

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్)





నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

# వరుసగా పరాజయాలే

కియారా అద్వానీ హిందీలోనే కాదు తెలుగులోనూ సినిమాలు చేస్తూ తన సత్తా చాటుతోంది. ఈ యేడాది 'టాక్సిక్' మూవీతో శాండిల్ ఉడ్ లోకి కూడా అడుగుపెడుతోంది. కేవలం గ్లామర్ డాల్ గా కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేస్తున్న కియారా అద్వానీ కెరీర్ లో 'వార్ –2'కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాలో కియారా అద్భుతమైన యాక్షన్ సీన్స్ చేసింది. అయితే వాటి గురించి కాకుండా కేవలం ఆమె ధరించిన బికినీ గురించి మాత్రమే సోషల్ మీడియాలో అత్యధికంగా చర్చ జరిగింది. అయితే ఈ సినిమా పరాజయం పాలు కావడంతో కియారా అద్వానీ ఖాతాలో వరుసగా ఐదు చిత్రం చేరినట్టు అయ్యింది. కియారా అద్వానీ కెరీర్ మొదలై పదకొండు సంవత్సరాలు అవుతోంది. యేడాది రెండు, మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగులోనూ 'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ' చిత్రాలలో నటించింది. తాజాగా ఈ యేడాది ఆమె నటించిన 'గేమ్ ఛేంజర్' కూడా విడుదలైంది. చివరి రెండు సినిమాలు పరాజయం పాలయ్యాయి. అయితే... 2022లో వచ్చిన 'బోల్ భులయ్యా –2' తర్వాత కియారా అద్వానీకి చెప్పుకోదగ్గ సక్సెస్ దక్కలేదు. అదే యేడాది వచ్చిన 'జుగ్ జుగ్ జియో' 'గోవింద నామ్ మేరా' సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఇక 2023లో వచ్చిన 'సత్యప్రేమ్ కి కథ' కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. 2024లో అయితే కియారా నటించిన ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. ఈ యేడాది ఇప్పటికే 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ కాగా... తాజాగా 'వార్ 2' –2) కూడా అదే ఖాతాలో చేరింది. దాంతో కియారా వరుసగా ఐదు ఫ్లాప్స్ అందుకుని డబుల్ హ్యాట్రిక్ కు చేరువైందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మరి త్వరలో విడుదల కానున్న యశ్ మూవీ 'టాక్సిక్' అయినా విజయం సాధించి, ఈ అందాల ముద్దుగుమ్మను సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందేమో



చూడాలి. కియారా అద్వానీ జీవితంలో ఈ మధ్య కాలంలో జరిగిన ఆనందకర సంఘటన ఏదైనా ఉందంటే జూలై 15న ఆమె అందాల బిడ్డకు జన్మనివ్వడమే!

# నందమూరి కుటుంబంలో విషాదం జయకృష్ణ సతీమణి కన్నుమూత


టాలీవుడ్‌ని వరుస విషాదాలు వెంటడుతున్నాయి. సోమవారం కోట శ్రీనివాసరావు సతీమణి రుక్మిణి కన్నుమూసిందని వార్త నుంచి తేరుకునేలోపు టాలీవుడ్‌కి మరో షాక్ తగిలింది. తాజాగా నందమూరి కుటుంబంలో విషాదం నెలకొంది. దివంగత నటుడు నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ (62) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పద్మజ మృతి పట్ల నందమూరి, దగ్గుబాటి కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఆమె దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు స్వయానా సోదరి. అలాగే, సినీ నటుడు నందమూరి చైతన్య కృష్ణకు తల్లి. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో



పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కాగా.. పద్మజ అంత్యక్రియలు హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించనున్నారు

## రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' మూవీ సెట్లో ఫుడ్ పాయిజన్
# ఆసుపత్రి పాలైన 120 మంది

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిల్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు . రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి




బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.


# 'హరిహర వీరమల్లు' కోసం ప్రభుత్వ నిధులు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మాజీ ఐఏఎస్ అధికారి ఎస్. విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'హరిహర వీరమల్లు' సినిమా ప్రమోషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులను వాడుకుని దుర్వినియోగం చేశారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఎస్. విజయ్ కుమార్ హైకోర్టుని కోరారు. అయితే విజయ్ కుమార్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లను చేర్చాల్సిందిగా రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ కేసు తదుపరి విచారణను హైకోర్టు వారం రోజుల పాటు వాయిదా వేసింది.

## వరుసగా అవకాశాలు అందుకుంటున్న కుర్రభామ
# శివాని నాగరం లేటెస్ట్ పిక్స్

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే శివాని నాగరం అనే ముద్దుగుమ్మ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని , కూచిపూడి నృత్యకారిణి కూడా.. ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఆమె ప్రస్తుతం "లిటిల్ హార్ట్స్" అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, "ఆరంభం" అనే సినిమాలో "అమాయకంగా" అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో



యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఆమె కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది, పిల్లలకు సంగీతం నేర్పిస్తుంది. భవిష్యత్తులో కథలో కీలకమైన, ప్రతిభను చాటే పాత్రలను చేయాలని ఆమె ఆసక్తి చూపిస్తోంది. ప్రస్తుతం సుహాస్ సరసన హే భగవాన్ అనే సినిమాలో నటిస్తుంది. సోషల్ మీడియాలో ఈ చిన్నదాని ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567